క్లుప్తంగా

కోర్టుకు బెంచీల వితరణ



బెంచీలను అందజేస్తున్న బార్ అధ్యక్షుడు గోళ్ల జయకృష్ణ

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల జిల్లా కోర్టు ఆవరణలో కక్షిదారులు కూర్చోవడానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకృష్ణ బెంచీలను మంగళవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇసుకపల్లె గురుమూర్తి జ్ఞాపకార్థకంగా సుమారు రూ.20వేలు విలువ గల బెంచీలను కక్షిదారుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, ఎస్ఎస్ఖాద్రి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న వీఓఏలు

నంద్యాల(న్యూటౌన్): వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ వద్ద 36 గంటల ధర్నాను చేపట్టారు. ఏపీ వెలుగు వీఓఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందిపల్లె సోమన్న, మిట్నాల తిరుపతయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం మాట్లాడుతూ వీఓఏల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేసి, సీబీఓహెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. వీఓఏలకు రూ.10లక్షలకు గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, వలంటరీ ఐడీఓ వీఓఏతో పని చేయించరాదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాస్కర్, వెంకటరమణ, పుల్లయ్య పాల్గొన్నారు.

నిందితుడికి జైలు శిక్ష

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి మంగళవారం సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డి గారి రాంభూపాల్‌రెడ్డి జైలు శిక్ష విధించినట్లు పోలీసులు, సిబ్బంది తెలిపారు. వివరాల మేరకు గిరినాథ్ సెంటర్‌లో దేవనగర్‌కు చెందిన షేక్ అలీబాషా వచ్చిపోయే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటే స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి 14రోజులు జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు.


నిరాశ్రయులకు మెరుగైన సేవలందించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(సిటీ): నిరాశ్రయులకు మెరుగైన సేవలందించాలని మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) సీఎంఎం (సిటీ మిషన్ మేనేజర్) విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శైలజా సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నైట్ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న వారికి తప్పనిసరిగా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. నాణ్యమైన ఆహారాన్ని, తాగు నీరు, వైద్య సేవలతో పాటు ఇతర సౌకర్యాలు సమకూర్చాలని చెప్పారు.

ఆరోగ్య సురక్షకు తనవంతు సాయంగా...



డాక్టర్‌కు మెడికల్ కిట్లను అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు నాగేంద్ర

దొర్నిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు, ఆర్ఎంపీ నాగేంద్ర తన వంతు సాయం అందించారు. వైద్యులు, రోగుల కోసం గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్, కొన్ని రకాల సిరప్‌లను మంగళవారం బుర్రారెడ్డిపల్లెలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండల వైద్యాధికారి నాగేంద్రకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శకుంతల, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ శ్రీపతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5న నారీశక్తి సమ్మేళనం

నంద్యాల(వ్యవసాయం): నవంబర్ 5వ తేదీన నారీ శక్తి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘమిత్ర కన్వీనర్ చిలుకూరి జ్యోతి, సంధ్యా, మాధవి తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్ఎస్ రోడ్డులోని సంఘమిత్ర కార్యాలయంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం నారీశక్తి సమ్మేళన కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ మహిళలు తమ కుటుంబంతో పాటు దేశం కోసం సమాజంలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. నవంబర్ 5న స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఉంటుందన్నారు. మహిళలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.











చిన్నవంగలిలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు,కృష్ణాపురంలో ఈసీజీ తీస్తున్న దృశ్యం, చిన్నకంబలూరులో మందులు పంపిణీ చేస్తున్న డీఎల్‌డీఓ, సుద్దమల్లలో వృద్ధురాలికి కళ్లజోడు పెడుతున్న ఎంపీపీ

బుర్రారెడ్డిపల్లెలో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న ధ్యేయం

- ఊరూరా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- ఉచితంగా మందులు, కళ్లద్దాల పంపిణీ

చాగలమర్రి: రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న ధ్యేయమని జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్.బాబులాల్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, ఎంపీటీసీ సభ్యుడు కె.లక్ష్మీరెడ్డి అన్నారు. మండలంలోని చిన్నవంగలి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం వైద్యాధికారి షేక్.ఇమ్రాన్, ఎంపీడీఓ మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సూమారు 500 మందికి వైద్య సేవలందించారు. మెరుగైన వైద్య సేవల కొరకు 23 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆసుపత్రులకు సిఫారసు చేశారు. 15 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్టార్-1 సూపర్‌వైజర్ రషీదా ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుభద్రమ్మ, సర్పంచ్ మౌలిబాషా, ఉపసర్పంచ్ శీలం రవిశంకర్ రెడ్డి, జెసీఎస్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు టి.రామగుర్విరెడ్డి, నాయకులు మల్లేశ్వరరెడ్డి, చిన్న లక్ష్మిరెడ్డి, వెంకటరెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా వైద్య శిబిరాలు

ఆళ్లగడ్డ : ఊరూరా వైద్య సేవలు చేరువయ్యాయి. జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్‌కృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. శిబిరంలో మొత్తం 11 మందిని ఆరోగ్రశ్రీ రెఫల్ కింద జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది. ప్రతి రోగికి సంబంధించిన కేస్‌షీట్, రిపోర్టులతో కూడిన ఒక బ్యాగును అందజేశారు. క్యాంప్‌లో 162 రకాల మందులు, 18 సర్జికల్ పరికరాలు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉంచారు.



చిన్నవంగలిలో గర్భిణులకు సామూహిక సీమంతం

జగనన ఆరోగ్య సురక్షకు విశేష ఆదరణ

రుద్రవరం: జగనన్న ఆరోగ్య సురక్షకు మంచి ఆదరణ లభిస్తోందని డీఎల్‌డీఓ జనార్దన్‌రావు అన్నారు. మండల పరిధిలోని చిన్నకంబలూరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్యాధికారులు జ్యోతివాణి, శరత్ చంద్ర, శ్రావణి, ఆప్తాలిమ్‌క్ నరసింహ్ములు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో దాదాపు 433 మంది రోగులకు వైద్యసేవలందించారు. కార్యక్రమంలో తహసీల్దారు రవీంద్ర ప్రసాదు, ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, సర్పంచు చెన్నప్ప, మండల కో ఆప్షన్ సభ్యులు మదార్ సాహెబ్ తదితరులు ఉన్నారు.

ప్రజలకు రక్ష జగనన్న సురక్ష

ఉయ్యాలవాడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు నాణ్యమైన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దమల్ల గ్రామ సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. 21 మందికి కంటి అద్దాలను ఎంపీపీ, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు రామమద్దిలేటిరెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, హసానమ్మ, తహసీల్దార్ రవికుమార్‌లు పంపిణీ చేశారు.

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

దొర్నిపాడు: ప్రజలందరి ఆరోగ్యాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించారు. డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ శిరీష, రామచంద్రయ్య, నాగసాయి, రుహుల్లాఖాన్‌లు 582 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శకుంతల, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, తహసీల్దార్ జయప్రసాద్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ శ్రీప్రతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఒక వరం

శిరివెళ్ల: జగనన్న ఆరోగ్య రక్ష పేదలకు ఒక వరమని ఎంపీపీ నాయక్ వసీం అన్నారు. మంగళవారం గుంప్రమాన్‌దిన్నెలో వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో స్పెషలిస్టులు భార్గవరెడ్డి, సునీత, శ్రావణి, దినేష్ రెడ్డి 528 మందికి వైద్య పరీక్షలు చేశారు. 24 మందిని ఆరోగ్యశ్రీ ఆపరేషన్లకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేంద్ర, సర్పంచు తలారి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

పులిమద్దిలో ఆరోగ్య సురక్ష శిబిరం

నంద్యాల(అర్బన్): మండలంలోని పులిమద్ది గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎంపీడీఓ సుగుణశ్రీ, గ్రామ సర్పంచ్ రఘురామిరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్లు భరత్‌కుమార్‌రెడ్డి, షెహలాం, సుధాప్రణతి, శ్రీకాంత్‌లతో పాటు ఏఎన్ఎంల ఆధ్వర్యంలో దాదాపు 583 మందికి వైద్య సేవలు అందించారు. సర్పంచ్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఎంతో వ్యయప్రయాసాలకోర్చి ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య శిబిరాలు పేదలకు వరంలా మారాయన్నారు.



గుంప్రమాన్‌దిన్నెలో మందులను అందజేస్తున్న ఎంపీపీ నాయక్ వసీం



జగనన్న ఆరోగ్య సురక్ష కేస్‌షీట్‌ను వృద్ధుడికి అందజేస్తున్న ఎంపీడీఓ సుగుణశ్రీ



నెహ్రూనగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్టు అందజేస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

గోస్పాడు: అందరికీ ఆరోగ్యం అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని వైస్ఎంపీపీ జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రియదర్శిణి, మురళీ మనోహర్‌లు 454మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 23మందిని ఇతర ప్రాంతాలకు రెఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరామిరెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప కార్యక్రమం



గ్రామంలోనే మంచి వైద్యనిపులతో వైద్యపరీక్షలు చేయడం గొప్ప కార్యక్రమం. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మంచి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించాలి. మాలాంటి వృద్ధులకు ఇటువంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుంది.

–సుబ్బారావు, బుర్రారెడ్డిపల్లె

చాలా సంతోషంగా ఉంది



నా మనువడు నూతన్‌ప్రకాశ్ కుమార్ పుట్టినప్పటి నుంచి ఉండాల్సిన బరువు, ఎత్తు ఉండక పోవడంతో పాటు అనారోగ్యంగా ఉండేవాడు. కొన్ని నెలల నుంచి విపరీతమైన జలుబు వచ్చి చెవిలో నుంచి చీము కారుతుంది. ఆరోగ్య సిబ్బంది ఇంటి దగ్గరకు వచ్చి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చి చూపించుకోవాలని టోకెన్ ఇచ్చారు. ఇక్కడికి వచ్చి పరీక్షలు చేయించా. పరీక్షలు నిర్వహించిన స్పెషలిస్ట్ డాక్టర్లు మరింత మెరుగైన పరీక్షల కోసం నంద్యాల వైద్యశాలకు రాసిచ్చారు.

– విమలమ్మ,ఆర్. కృష్ణాపురం

పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వీడండి

నంద్యాల(సిటీ): పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ సిబ్బంది అలసత్వం వీడాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో పలు ప్రాంతాలను ఉదయం 5గంటల నుంచి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను, సిబ్బంది హాజరు నమోదును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ మేస్త్రీలు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు తప్పనిసరిగా విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలన్నారు. 10వ వార్డులో సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో సచివాలయ హెల్త్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో వైద్య సర్వే పక్కగా చేయాలన్నారు. ప్రజల ఇంటి వద్ద కుటుంబ సభ్యులందరి ఆరోగ్య వివరాలను సేకరించాలన్నారు. సేవలను ప్రతి ఒక్కరికీ అందించి వారికి పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి

భక్తిశ్రద్ధలతో అష్టాదళ పాద పద్మారాధన సేవ



నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖర దేవస్థానంలో మంగళవారం అమ్మవారికి అష్టాదళ పాద పద్మారాధన సేవ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పండ్ల రసాలు, నిమ్మరసంచే ప్రత్యేక అభిషేకం చేశారు. అమ్మవారిని మంగళగౌరిగా అలంకరించిన అనంతరం 108 వెండి పుష్పాలచే అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం అమ్మవారికి చీర, ఒడి బియ్యం సమర్పించి మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మీనారాయణ, అర్చకులు రాఘవేంద్రాచారి, సుబ్బాచారి, ఆరవేటి వాసు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంజీవనగర్ రామాలయంలో..

సంజీవనగర్ రామాలయంలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి వారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చివరి మంగళవారం 108 వెండి పుష్పాలచే అష్టాదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

నల్లచట్టాన్ని ఉపసంహరించుకోవాలి

గోస్పాడు: రాయలసీమను ఎడారిగా మార్చే నల్లచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. చట్టాలతో రాయలసీమకు జరిగే అన్యాయంపై ప్రజలను జాగృతం చేసే చైతన్య కార్యక్రమాన్ని మంగళవారం గోస్పాడులో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలవరం ద్వారా ఆదా అయ్యే మిగులు జలాల్లో 45 టీఎంసీల నీరు రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించాలన్నారు. ఏ మాత్రం జలాలపై హక్కు లేని తెలంగాణ రాష్ట్రం కృష్ణా జలాలపై హక్కులు ప్రకటించుకొని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయించుకుందన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన ప్రభుత్వాలు అంతర్గతంగా తెలంగాణకు సహకరించి రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సాగునీటి సాధన సమితి నాయకులు వైఎస్‌రెడ్డి, బాలీశ్వరరెడ్డి, హుసేని, మహిపాల్‌రెడ్డి, నారా మహేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు చిత్రలేఖన పోటీలు

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని నంది విజ్ఞాన కేంద్రంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ బి.రామరాజు తెలిపారు. 1వ తరగతి నుంచి 3వ తరగతి వరకు, 4 నుంచి 7వ తరగతి వరకు పర్యావరణం, ప్రకృతి అనే అంశంపై, 8 నుంచి 10వ తరగతి వరకు మతసామరస్యం అనే అంశంపై పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలన్నారు. 4గంటలకు బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు.

భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నందికొట్కూరు రూరల్ : భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను తొలగించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు ఎలాంటి తప్పులు లేకుండా వీలైనంత త్వరగా భూ సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో భూసర్వే డీటీ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి
- ఎస్.కొత్తపల్లెలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఉయ్యాలవాడ : ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్లూరు గ్రామ సచివాలయ పరిధిలోని ఎస్.కొత్తపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, గ్రామ నాయకులు మిట్టా నారాయణరెడ్డి, ఆరికట్ల శివరామక్రిష్ణారెడ్డిలతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిగా వున్నారా అని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని దీంతో లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడ్డాయని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం తీసుకువచ్చి ఎంతో మంది పేదలకు ప్రాణం పోశారని గుర్తు చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన మందులను అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మెంబర్ గజ్జెల క్రిష్టారెడ్డి, మాజీ గ్రామ ఉప సర్పంచ్ కూలూరు రామకృష్టారెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

త్వరలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు

ఆళ్లగడ్డ : పట్టణంలోని పేదలకు మంజూరైన టిడ్కో ఇళ్లు త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. పట్టణ శివారులోని టిడ్కో గృహ సముదాయాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు నివాస యోగ్యానికి అవసరమైన అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి గృహ ప్రవేశాలు చేసే బృహత్తర కార్యక్రమాన్ని త్వరలో చేపడుతామన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న పనుల నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, ఏఈ సురేంద్రారెడ్డి, టిడ్కో ఇన్‌చార్జి రామసుబ్బయ్య ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సీఐ

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని శిరివెళ్ల సీఐ వంశీధర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తూరు నుంచి ఇటీవల బదిలీపై నంద్యాల జిల్లాకు వచ్చిన వంశీధర్‌ను జిల్లా అధికారులు శిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కేటాయించడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు.



మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

నంద్యాల(న్యూటౌన్): ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ ఒత్తిడి వల్ల విద్యకు దళిత విద్యార్థులు దూరమవుతున్నారని అన్నారు. బయోమెట్రిక్ సర్వర్లు పని చేయడం లేదని, వసతి గృహాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు పాడైపోయాయని, మరమ్మతులు చేయించాలన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, వెంకట్, నరేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దు

నంద్యాల(న్యూటౌన్): విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తే పార్లమెంట్‌ను ముట్టడిస్తామని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లాభాల్లో నడుస్తూ లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మడానికి కుట్ర పన్నుతుందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సుంకయ్య, లక్ష్మయ్య, విష్ణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన స్థానంలో మెరుగైన వసతులు కల్పిస్తాం



మాట్లాడుతున్న పాలక మండలి సభ్యులు

నంద్యాల (సెంట్రల్): ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మెరుగైన వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మురళి నాథ్ రెడ్డి అన్నారు మంగళవారం వారు ఆర్ఏఆర్ఎస్‌లో పర్యటించారు. వారు మాట్లాడుతూ.. పరిశోధన స్థానంలో పరిశోధనలకు అవరోధంగా ఉన్న పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పురోగతికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పరిశోధన స్థానం సాహసంచాలకులు ఎన్.సీ. వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూగోవిందిన్నె గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. స్థానిక సచివాలయం ఆవరణలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, వైద్య నిపుణులతో చికిత్సలు నిర్వహిస్తారన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చాగలమర్రి సచివాలయం-1 పరిధిలో..

చాగలమర్రి: స్థానిక సచివాలయ-1 పరిధిలోని 1, 2, 3, 4 వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక శిబిరాన్ని మొయిన్ బజారులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంలో బుధవారం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ తొలసమ్మ, ప్రభుత్వ వైద్యాధికారిణి అంజలి తెలిపారు. శిబిరం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. వారు మాట్లాడుతూ ఆయా వార్డుల ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందవలసిందిగా కోరారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

నంద్యాల(అర్బన్): పట్టణంలోని బైర్మల్‌వీధి సత్రం బడి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది మంది తిరిగే ప్రధాన రహదారిలో ఎటువంటి ఫెన్సింగ్ లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి చుట్టూ ఫెన్సింగ్ వేయాలని కోరుతున్నారు.

